



W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ANN తెలుగు

27-3-2026

వరంగల్







# కల్తీ కారం తయారీపై అధికారులు కన్నెర

## వరంగల్ లో కల్తీ వ్యాపారుల మోసం బట్ట బయలు

### తయారీ కేంద్రం పై ఫుడ్ సేఫ్టీ,పోలీసుల సంయుక్త దాడులు

ఎక్కువ మొత్తంలో డబ్బులు సంపాదించాలనే దురుద్దేశంతో నగరంలో కొంతమంది బడా వ్యాపారులు నాణ్యత పేరుతో నిత్యవసర వస్తువులను కల్తీకి తెగబడుతున్నారు. కారంపాడి పేరుతో అక్రమార్జనకు పాల్పడుతున్న వ్యాపారుల మోసాలను అధికారులు గుట్టురట్టు చేస్తున్నారు. సులభంగా డబ్బును సంపాదిం చేందుకుగాను అమాయక ప్రజలను మోసం చేస్తున్న కారం పాడి తయారీదారుల అక్రమాలపై సంబంధిత అధికారులు ఫోకస్ చేస్తున్నారు.

- మహా వరంగల్ బ్యూరో







## పోలీసు శాఖలో పదోన్నతుల పరేషాన్

తెలంగాణ  పోలీస్ శాఖలో గత కొన్ని ఏళ్లుగా సీనియారిటీ ప్రకారం పోలీస్ అధికారులకు పదోన్నతులు పెండింగ్లో ఉన్నాయి. కాగా ఒకే డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న అధికారుల పదోన్నతుల పై వివక్షత కొనసాగుతోంది. జోన్ల వారిగా పని చేస్తున్న ఒకే బ్యాచ్ లో శిక్షణ పొందిన వారికి సీనియార్టీ ప్రకారం పదోన్నతి లభించకుండా, జోన్ల వారిగా ఖాళీ అయ్యే పోస్టులను బట్టి పదోన్నతులు కల్పించే పద్ధతి ద్వారా కొనసాగింపుతో అంతరాలు పెరుగుతున్నాయి.




## పన్ను వసూళ్లలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

గ్రేటర్ వరంగల్ నగరంలోని పన్ను వసూళ్లలో అధికారులు సిబ్బంది యొక్క నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదని హనుమకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.  పన్ను వసూళ్ల పరిశీలన లో భాగంగా  గురు వారం కలెక్టర్  వరంగల్ పరిధిలోని  పోచమ్మ మైదాన్ ఈ-సేవ, చార్ బౌలి, మండి బజార్  ప్రాంతాలో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టి పన్ను వసూళ్ల తీరు ను పరిశీలించారు.




## ఎస్సై సురేష్‌పై సస్పెన్షన్ వేటు

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ అధికారుల తీరుపై ఇటీవల తీవ్రస్థాయిలో అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది అధికారులు పోలీస్ శాఖ పరువు, ప్రతిష్టలకు భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తున్నారని గత కొంతకాలంగా ఆ శాఖలోని పోలీస్ సిబ్బంది గుసగుస లాడుకుంటు న్నారు.

# ఎస్సై సురేష్‌పై సస్పెన్షన్ వేటు

- మొదట విఆర్‌కు అంతలోనే సస్పెన్స్ వేటు
- మహిళ పట్ల అనుచిత వ్యవహారమే కారణం
- డిపార్ట్మెంట్ విచారణతో సస్పెన్షన్‌కు ఆదేశాలు జారీచేసిన సీపీ



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ అధికారుల తీరుపై ఇటీవల తీవ్రస్థాయి లో అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది అధికారులు పోలీస్ శాఖ పరువు, ప్రతిష్టలకు భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తున్నారని గత కొంతకాలంగా ఆ శాఖలోని పోలీస్ సిబ్బంది గుసగుస లాడుకుంటున్నారు. ఇది గమనిస్తున్న వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆ పోలీస్ అధికారుల పై క్రమశిక్షణ చర్యలు చేపడుతున్నారు. కాగా మంత్రి కొండా సురేఖ ఇలాఖలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎం సురేష్ పై అవినీతి ఆరోపణలతో పాటు మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించిన్నట్టుగా ఆరోపణలు వచ్చాయి. ఈ విషయం పై వరంగల్ ఏఎస్పీ శుభం ప్రకాష్ దృష్టికి రాగానే మొదట సదరు ఎస్సై ని రెగ్యులర్ గా నియమించే వీధుల నుంచి తప్పించి నేర విభాగం విధులు అప్పగించారు. గతంలోనే ఐపీఎస్ ఆఫీసరైన వరంగల్ ఎస్పీ శుభం పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశం పై పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ శాఖాపరమైన విచారణకు ఆదేశించారు. ఇటీవల విచారణలో ఆరోపణలు నిజమని నిర్ధారించిన్నట్లుగా తెలుస్తోంది. మొదట మంగళవారం విఆర్ కు అటాచ్ చేసిన ఎస్ఐ ని సదరు ఏఎస్పి సిఫార్సు మేరకు బుధవారం రాత్రి పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సస్పెన్షన్ వేటు వేసిన్నట్లుగా తెలుస్తోంది. ఎస్సై మంత్రికి అత్యంత సన్నిహితుడైన వ్యక్తితో సత్సంబంధాలు కలిగి ఉన్నారు. సదరు నేత అండదండతో ఆ ఎస్సై దురుసుగానే కాక ఎవ్వరిని లెక్క చేయకుండా వ్యవహరించారనే ఆరోపణలు చాలానే ఉన్నాయి. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ ఎస్సై పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడానికి రాజకీయ ఒత్తిళ్ల కారణంగా దాదాపు ఆరు నెలలకు పైగానే పట్టింది. ఈ వేటుతో మరికొందరు పోలీస్ అధికారుల పై పోలీస్ కమీషనర్ క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం ఖాయమని తెలుస్తోంది.

## పరిసరాల పరిశుభ్రతపై అవగాహన తప్పనిసరి



**మహా వరంగల్ బ్యూరో:** వ్యక్తిగత శుభ్రత తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకున్నట్లయితే ఎటువంటి అంటూవ్యాధులు ప్రబలే అవకాశాలు ఉండవని 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. ఉర్సు కురుమవాడలోని అన్న మిత్ర శ్రీ బాలికకు డెంగ్యూ వ్యాధి సోకిందని డాక్టర్లు నిర్ధారించారు. ఈ సందర్భంగా వరంగల్ మహానగరపాలక సంస్థ మలేరియా విభాగం ద్వారా వారి ఇంటి తో పాటు చుట్టు ప్రక్కన గల ఇండ్లలో దోమల మందును స్ప్రే చేసే విధానాన్ని కార్పొరేటర్ మరుపల్ల రవి పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ మరుపల్లి రవి మాట్లాడుతూ తమ ఇండ్లలోని చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపల్ స్వచ్ఛ ఆటో సిబ్బందికి అందించాలని, ఎక్కువగా మురుగు కాల్వల్లో చెత్తాచెదారం వేయడం వలన మురుగునీరు బయటకు పోక సిల్ట్ పేరుకుపోయి దోమలు పుట్టుక వచ్చి ప్రజలు అనారోగ్యంతో అనేకమంది ఆస్పత్రి పాలవుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ మధుకర్ హెల్త్ అసిస్టెంట్ శివకుమార్ సిబ్బంది గణేష్ ప్రదీప్ రాజు లు ఉన్నారు.




# కల్తీ కారం తయారీపై అధికారులు కన్నెర

## వరంగల్ లో కల్తీ వ్యాపారుల మోసం బట్ట బయలు

### తయారీ కేంద్రం పై ఫుడ్ సేఫ్టీ,పోలీసుల సంయుక్త దాడులు

**మహా వరంగల్ బ్యూరో:** ఎక్కువ మొత్తంలో డబ్బులు సంపాదించాలనే దురుద్దేశంతో నగరంలో కొంతమంది బడా వ్యాపారులు నాణ్యత పేరుతో నిత్యవసర వస్తువులను కల్తీకి తెగబడుతున్నారు. కారంపొడి పేరుతో అక్రమార్జనకు పాల్పడుతున్న వ్యాపారుల మోసాలను అధికారులు గుట్టురట్టు చేస్తున్నారు. సులభంగా డబ్బును సంపాదించేందుకుగాను అమాయక ప్రజలను మోసం చేస్తున్న కారం పొడి తయారీదారుల అక్రమాలపై సంబంధిత అధికారులు ఫోకస్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో చేలాగాట మాడుతున్న వ్యాపారుల బాగోతాన్ని బట్ట బయలు చేస్తూ అక్రమార్కుల చీకటి బాగోతాన్ని అధికారులు గుర్తించి కొరడా ఝులిపిస్తున్నారు. వివరాలు కెళ్తే.. వరంగల్ ఎనుమాముల మార్కెట్ సమీపంలోని ఓ ఇండస్ట్రీస్ పై ఆహార నియంత్రణ శాఖ అధికారుల తో కలిసి పోలీసులు మెరుపు దాడులు చేశారు. మిర్చి తొడిమల తో కల్తీ కారం తయారు చేస్తున్నట్లు గుర్తించారు. దాదాపు 70 బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. ఆహార భద్రతా అధికారులు కృష్ణమూర్తి, మౌనిక తో కలిసి ఏనుమాముల ఇన్స్పెక్టర్ జువ్వాజి సురేశ్ ఈ తనిఖీలు చేపట్టారు. నిర్వాహకుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మహా పత్రిక

# వైభవంగా శ్రీ భద్రకాళి నవరాత్ర మహోత్సవాలు





**మహా వరంగల్ బ్యూరో:** ఓరుగల్లు మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్ర మహోత్సవములు ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. కార్యక్రమాలలో భాగంగా గురువారం ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం జరుపడిన పిమ్మట కల్పోక్త ప్రకారం వసంత నవరాత్ర ఉత్సవాల సందర్భంగా జరుపవలసిన విశేష జపహటరీమార్చనాభిషేకములు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి లక్ష పసుపు రంగు చామంతికా (చామంతి) పూలతో లక్షపుష్పార్చన జరిపి అమ్మవారికి నివేదనలు సమర్పించి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. గురువారం నిర్వహించిన లక్షపుష్పార్చన కార్యక్రమానికి ఉభయదాతలుగాపాజూరి శ్రీరాం-శ్రావణి, సబిత, సమత, పబ్బ శివకుమార్-స్రవంతి, బీయాల అంజన్న-అక్షర వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు మోత్కూరి మయూరి, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ, అనంతుల శ్రీనివాస్ పాల్గొనగా పూజానంతరం ఉభయదాతలకు అమ్మవారి శేష వస్త్రాలు బహూకరించి ప్రసాదాలు అందజేశారు. అనంతరం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు, ఆచార్య వెలిదండ నిత్యానంద రావు కాకతీయ విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు బన్న ఐలయ్య భద్రకాళి దేవస్థానాన్ని సందర్శించు కున్నారు. వీరి వెంట జానపద గిరిజన విజ్ఞాన పీఠం పీఠాధిపతులు డాక్టర్ గడ్డం వెంకన్న, సతీష్ సునంద తదితరులు ఉన్నారు. వీరికి ఆలయ ధర్మకర్త శ్రీ తొనుపునూరి వీరన్న అమ్మవారి శేష వస్త్రాలు బహుకరించి ప్రసాదాలు అందజేశారు. వీరితోపాటు సినీ నటులు దీపక్ సరోజ్, రచ్చ రవి, ప్రొడ్యూసర్ హరి బాబు, డైరెక్టర్ హరీష్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.



# రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లాలోని గొర్రెకుంట లో జరిగిన రోడ్డు ప్రమాదంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, వరంగల్ మహానగర పాలక సంస్థ 15వ డివిజన్ గొర్రెకుంట గ్రామానికి చెందిన లాదెళ్ల ప్రవీణ్--సునీత దంపతులకు అక్షయ్, మింటూ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ నెల 25వ తేదీ బుధవారం ఉదయం అక్షయ్ తాగునీటి కోసం ఆటోలో వెళ్తుండగా గ్రామ సమీపంలో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో అక్షయ్ తీవ్రంగా గాయపడగా, స్థానికులు వెంటనే స్పందించి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ గురువారం ఉదయం అక్షయ్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడు గొర్రెకుంట ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. ఎదిగిన కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరు అవుతున్నారు దీంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.



# బాధితులకు న్యాయం జరిగేలా పోలీసులు కృషి చేయాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

## సంగెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సీపి

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గురువారం సంగెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్‌కు సంగెం అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. మొదట సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, స్టేషన్ ఆవరణలో మామిడి మొక్కను నాటారు, అనంతరం సీపీ పోలీస్ స్టేషన్‌ను సమగ్రంగా పరిశీలించిన కమిషనర్, స్టేషన్ పరిధిలోని గ్రామాలు, ప్రజల జీవన విధానం, స్థానికంగా జరుగుతున్న నేరాలు, రౌడీ షీటర్లు, అనుమానితుల పై వివరాలను ఇన్స్‌పెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. అలాగే పోలీస్ సిబ్బంది పనితీరు, బీట్ వ్యవస్థ, పెట్రోలింగ్, రికార్డుల నిర్వహణ పై సమీక్ష నిర్వహించారు. అనంతరం స్టేషన్‌లో నమోదు అయిన కేసులు, పెండింగ్ ఉన్న కేసులు, నిందితుల అరెస్టుకు సంబంధించిన అంశాల పై రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడికి న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగేలా పనిచేయాలని సూచించారు.



ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని, విధి నిర్వహణలో అలసత్వం లేకుండా, పారదర్శకంగా సేవలు అందించాలని తెలిపారు. ప్రజల విశ్వాసం పొందే విధంగా పోలీసులు తమ విధులను నిర్వర్తించాలని



ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, మామూనూర్ ఏసీపీ వెంకటేష్, పర్వతగిరి సిఐ రాజగోపాల్, సంగెం ఎస్. ఎస్. ఐ వంశీ కృష్ణతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# పేలుడు పదార్థాల కలకలం

అక్రమంగా నిల్వ చేసిన జిలెటిన్ స్టిక్స్, డిటోనేటర్లు, అమ్మోనియం నైట్రేట్ సీజ్

## మహిళ ఇంట్లో ప్రమాదకర పేలుడు పదార్థాల పట్టివేత

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ నగరంలో అక్రమంగా పేలుడు పదార్థాలు నిల్వ ఉంచిన ఘటన కలకలం సృష్టించింది. నగరంలో ఎటువంటి అనుమతులు పొందకుండానే జిలెటిన్ స్టిక్స్, డిటోనేటర్లు, అమ్మోనియం నైట్రేట్స్, కార్డేస్ వైర్ బిండల్స్ ను జన వాసాల మధ్య ఉన్న ఓ మహిళ ఇంట్లో నిల్వ చేశారు. ఈ అంశం పై టాస్క్ ఫోర్స్ పోలీసులు పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్ ఏసీపీ ఎలిగేటి మధుసూదన్ పర్యవేక్షణలో ఇన్స్పెక్టర్ బాబులాల్ సారథ్యంలో ఆకస్మిక దాడులు చేశారు. మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని బీరన్నకుంట లోని శివరాత్రి అనిత (38)తన ఇంట్లో అక్రమంగా నిల్వ చేశారు. 41 జిలిటీన్ స్టిక్స్, 80 డిటోనేటర్స్ , 17 కార్డేస్ వైర్ బండిల్స్, 5 అమ్మోనీయం నైట్రేట్ ను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకోవడం తో పాటు 21 వేల 450 రూపాయల విలువైన వాటిని పట్టుకొని నిందితురాలిని స్థానిక మిల్స్ కాలనీ పోలీసులకు అప్పగించారు. తదుపరి విచారణ కోసం నిందితురాలిని మిల్స్ కాలనీ పోలీసులకు అప్పగించారు. దీని పై మిల్స్ కాలనీ పోలీసులు విచారణ చేపట్టారు.





# 6 నెలలుగా జీతం రాక ఉద్యోగుల వేదన

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా

### సూపరింటెండెంట్‌కు వినతి పత్రం అందజేత

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా డీఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో ఆఫీస్ సూపరింటెండెంట్ అనిల్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, గత సెప్టెంబర్ నుంచి ఫిబ్రవరి వరకు ఆరు నెలల జీతాలు అందకపోవడంతో ఉద్యోగులు పరిస్థితి దయానీయంగా మారిందని ఇంటి కిరాయిలు, పిల్లల బడి ఫీజులు, ఈఎంఐ లు, కుటుంబ పోషణ కూడా కష్టంగా మారిందని ప్రభుత్వం వెంటనే స్పందించి వేతనాలు విడుదల చేయాలని కోరారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగుల తో పాటు మాకు కూడా ప్రతి నెలా 5 వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను యధావిధిగా కాంట్రాక్ట్ లో కొనసాగించాలని , ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని లేదా ప్రభుత్వమే నేరుగా ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలని, మహిళ ఉద్యోగులకు వేతనం తోపాటు ప్రసూతి సెలవులు 180 రోజులు మంజూరు చేయాలని, పై సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేదంటే ఈ నెల 29 వ తేదీన హైదరాబాద్ ఇందిరా పార్కు లో మహాధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అజ్మీర్ విజయ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యులకు అండగా సనాతన హిందూ సేవా సమితి



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ మహానగరం లోని మన సనాతన హిందూ సేవా సమితి సభ్యులు అభాగ్యులకు అండగా నిలుస్తున్నారు. ఇప్పటివరకు వీరి ఆధ్వర్యంలో 169 వ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా తల్లితండ్రులు లేని అనాథలకు, అభాగ్యులకు దాతల సహకారంతో సహాయం అందజేస్తున్నారు. వరంగల్ రైల్వే గేట్ ప్రాంతానికి చెందిన వెల్దండి నాగరాణి వికలాంగురాలి వివాహానికి కావాల్సిన బియ్యం తో పాటు నిత్యావసర సరుకులను గురువారం అందజేశారు. ఈ కార్యక్రమం లో సేవా సమితి వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, సలహాదారులు అంచూరి వేణుగోపాల్, ప్రతాపగిరి గణేశ్, గ్రూప్ సభ్యులు బడుగు రాము, గంగిడి ధర్మారెడ్డి,, బైరిశెట్టి కార్తీక్, మేకల శశికాంత్, నగునూరి సంతోష్, పేర్ల భరత్, మేరుగు కరుణాకర్ పాల్గొన్నారు.

05
FOLLOW: @ANNTELUGU
27-3-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
వరంగల్
మహా పత్రిక
ANN తెలుగు

# పోలీసు శాఖలో పదోన్నతుల పరేషాన్

- డిపార్ట్మెంట్ లోపాలపై గళం విప్పిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
- జూనియర్లకు సెల్యూట్ కొట్టే పరిస్థితుల్లో సీనియర్ ఆఫీసర్లు
- ట్రైనింగ్ నుండే సీనియార్టీని ఫిక్స్ అప్ చేయాలని డిమాండ్

**మహా వరంగల్ బ్యూరో:** తెలంగాణ పోలీస్ శాఖలో గత కొన్ని ఏళ్లుగా సీనియారిటీ ప్రకారం పోలీస్ అధికారులకు పదోన్నతులు పెండింగ్లో ఉన్నాయి. కాగా ఒకే డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న అధికారుల పదోన్నతుల పై వివక్షత కొనసాగుతోంది. జోన్ల వారిగా పని చేస్తున్న ఒకే బ్యాచ్ లో శిక్షణ పొందిన వారికి సీనియార్టీ ప్రకారం పదోన్నతి లభించకుండా, జోన్ల వారిగా ఖాళీ అయ్యే పోస్టులను బట్టి పదోన్నతులు కల్పించే పద్ధతి ద్వారా కొనసాగింపుతో అంతరాలు పెరుగుతున్నాయి. ఇదే శాఖలో పనిచేస్తున్న జూనియర్ల కు ప్రమోషన్స్ లభించడంతో సీనియర్లు సెల్యూట్ కొట్టే విషమ పరిస్థితులు నెలకొన్నాయి. ఇదంతా క్రమశిక్షణకు మారుపేరుగా చెప్పుకొనే పోలీస్ శాఖలో తారతమ్యంతో కూడిన విబేధాలు నెలకొంటున్నాయి. సంవత్సరాలుగా ప్రభుత్వాలు మారుతున్నాయి.. పాలకులు, అధికారులు మారుతున్నారే తప్ప...పోలీస్ డిపార్ట్మెంట్ లోని లోపాలను సరిదిద్దే ప్రయత్నాలు చేపట్టడం లేదని రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి యే హోమ్ శాఖ వ్యవహారాలు చూస్తుండటంతో పోలీస్ శాఖలోని లోటుపాట్ల పై వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు అసెంబ్లీలో తన గళం విప్పారు. గురువారం శాసనసభలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మల్టీ జోన్-1, జోన్-2 పోలీస్ అధికారుల పదోన్నతుల విషయంలో జరుగుతున్న అన్యాయాలను క్షుణ్ణంగా ప్రస్తావించారు.

## అధికారులందరికి సమాన న్యాయం

ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, చెన్నై రాష్ట్రాలు అనుసరిస్తున్న పద్ధతులను తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో ఆచరిస్తే ప్రమోషన్స్ పై ఉన్న అపోహలు తొలగిపోయి పోలీస్ డిపార్ట్మెంట్లో పని చేసే అధికారులందరికి సమాన న్యాయం చేకూరుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు సూచించారు. ఈ అంశంపై ఉన్న ఫైల్ ఇప్పటికీ పెండింగ్లో ఉందని, వెంటనే అంశం పై తుది నిర్ణయం తీసుకోవాలని కోరారు. అలాగే ఏఆర్ నుంచి సివిల్ కు కన్వర్షన్ అయ్యే కానిస్టేబుళ్ల అంశం కూడా 2017 నుంచి పెండింగ్ లోనే ఉందని ఎమ్మెల్యే ఎత్తి చూపారు. పైన తెలిపిన అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి అర్హులైన పోలీస్ అధికారులు పదోన్నతులు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సీఎం ను కోరారు.



## ముఖ్యమంత్రులకు వినతి పత్రాలు

గతంలో తాను పోలీస్ శాఖలో పని చేశానని, ఈ అంశంపై అప్పుడే మాజీ ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం అందజేశామని గుర్తు చేశారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలిసి వినతిపత్రం అందజేశామని పేర్కొన్నారు. ట్రైనింగ్ నుండే సీనియార్టీని ఫిక్స్ అప్ చేస్తే, అంతరాలు, అసమానతలు తొలగి పోతాయని తెలిపారు.

## జోన్ల వారిగా కొనసాగుతున్న ప్రమోషన్లు

ముఖ్యంగా పోలీస్ శాఖలో జోన్ల వారిగా కొనసాగుతున్న ప్రమోషన్ల వల్ల ఒకే రాష్ట్రంలోని, ఒకే బ్యాచ్ వారికి సమాన ప్రమోషన్స్ లభించక కొనసాగుతున్న అసమానతల అంశం పై అసెంబ్లీలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సభలో ప్రస్తావించారు. పోలీస్ డిపార్ట్మెంట్ ప్రమోషన్ల విషయంలో మల్టీజోన్-1, జోన్-2 వారి కంటే హైదరాబాద్, సైబరాబాద్ రేంజ్లో పని చేసే పోలీస్ ఆఫీసర్స్ కు వేకెన్సీ అవకాశాలు ఎక్కువగా లభిస్తున్నాయని పదోన్నతులు పొందుతున్న విషయాలను ఎత్తి చూపారు. హైదరాబాద్, సైబరాబాద్ జోన్ల లో విధులు నిర్వర్తించే పోలీస్ అధికారులకు తొందరగా ప్రమోషన్లు వస్తున్నాయన్నారు. ప్రమోషన్స్ పొంది సిఐలు, డిఎస్పీలు కాగానే సేమ్ బ్యాచ్ లో ఉన్న మల్టీజోన్-1, జోన్-2 పోలీస్ అధికారులకు తప్పని పరిస్థితుల్లో సెల్యూట్ కొట్టే విషమ పరిస్థితులు ఎదురై ఇబ్బందులు, అవమానాలు పడుతున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు.

# పన్ను వసూళ్లలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

## జిల్లా కలెక్టర్, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్





**మహా వరంగల్ బ్యూరో:** గ్రేటర్ వరంగల్ నగరంలోని పన్ను వసూళ్లలో అధికారులు సిబ్బంది యొక్క నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదని హనుమకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. పన్ను వసూళ్ల పరిశీలన లో భాగంగా గురువారం కలెక్టర్ వరంగల్ పరిధిలోని పోచమ్మ మైదాన్ ఈ-సేవ, చార్ బౌలి, మండి బజార్ ప్రాంతాలో ఆకస్మికం గా తనిఖీలు చేపట్టి పన్ను వసూళ్ల తీరు ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పోచమ్మ మైదాన్ జంక్షన్ వద్ద గల బల్దియా ఈ సేవా కేంద్రాన్ని సందర్శించి పన్నుల సేకరణ తీరును పి ఓ ఎస్ ద్వారా సేకరిస్తున్న తీరును పరిశీలించారు. ఇప్పటికే రెవెన్యూ అధికారులకు లక్ష్యాన్ని నిర్దేశించినందున వారికి కేటాయించిన పన్నుల సేకరణ డిమాండ్, ఇప్పటివరకు జరిపిన వసూళ్లు, ఇంకా చేయాల్సిన పన్ను వసూళ్ల సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పన్నులతో ముడిపడి ఉన్న పెనాల్టీ లను కూడా వసూళ్ల చేయాలని ఎలాంటి రిబేట్ అవకాశాలు లేవని పూర్తి స్థాయిలో పన్ను లు వసూళ్లు చేయాలని ఈ నెల 31 లోగా అనుకున్న లక్ష్యాలను చేరుకునే విధం గా పని చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో రెవెన్యూ అధికారి రావుల ఆనంద్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సోహైల్ వార్డు ఆఫీసర్ లు బిల్ కలెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.



## తాళం వేసి ఉన్న ఇంట్లో చరవాణి చోరీ

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ కొత్తవాడ ప్రాంతంలో తాళం వేసి ఉన్న ఇంట్లోకి గుర్తుతెలియని వ్యక్తి చొరబడి మొబైల్ ఫోన్ దొంగిలించిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే కొత్తవాడ కు చెందిన నివాసి కాగితాల నాగరాజు (44), ఎలక్ట్రీషియన్ గురువారం ఉదయం 7 గంటలకు తన భార్యతో కలిసి ఇంటికి తాళం వేసి సమీపంలోని హనుమాన్ దేవాలయం గ్రౌండ్‌కు వాకింగ్ కు వెళ్లారు. తిరిగి 7 36 గంటలకు వచ్చేసరికి ఇంటి గేటు తో పాటు తలుపులు తెరిచి ఉండటాన్ని గమనించి లోపలికి వెళ్లి చూడగా, గుర్తుతెలియని వ్యక్తి ఒకరు వారి ఒప్పో మొబైల్ ఫోన్‌ను దొంగిలించి ద్విచక్ర వాహనం పై పరారవుతుండటం కనిపించింది. దొంగిలించబడిన మొబైల్ విలువ సుమారు రూ.17,000 వేలు ఉంటుందని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడిని గుర్తించేందుకు ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.

## వెండితో పరారైన జ్యువెలరీ షాపు యజమాని

**మహా వరంగల్ బ్యూరో:** కాలి గొలుసులు (కడియాలు) చేయిస్తానని నమ్మించి, ఓ మహిళ వద్ద నుండి వెండిని తీసుకుని జ్యువెలరీ షాపు యజమాని ఉడాయించిన ఘటన వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే హన్మకొండ కుమ్మరివాడ కు దామెరప్పల రజిత (35), గత ఏడాది ఆగస్టులో రామన్నపేటలోని 'శ్రీ సహస్ర జ్యువెలర్స్' యజమాని తుమ్మలపల్లి అనిల్ వద్దకు వెళ్లారు. 50 తులాల కడియాలు చేయమని ఆర్డర్ ఇచ్చి, అందుకోసం తన వద్ద ఉన్న 13 తులాలు సుమారు రూ. 40,000 విలువ చేసే వెండిని అతనికి అప్పగించారు. రెండు నెలల్లో ఇస్తానని నమ్మించిన అనిల్, ఆ తర్వాత నుండి ఫోన్ స్విచ్చాఫ్ చేసి తప్పించుకు తిరుగుతున్నాడు. గురువారం బాధితురాలు షాపు వద్దకు వెళ్లి చూడగా, అది మూసివేసి ఉందని నిందితుడు పరారైనట్లు స్థానికుల ద్వారా తెలుసుకున్న రజిత, పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలిస్తున్నట్లు మట్టెవాడ ఇన్స్పెక్టర్ ఎన్ కరుణాకర్ రావు తెలిపారు.

## వివాహిత మహిళ అదృశ్యం

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ బ్యాంక్ కాలనీ-2 కు చెందిన ఇనుముల సంధ్యారాణి (24) అనే వివాహిత మహిళల అదృశ్యమైనట్లు ఫిర్యాదు రాగ మట్టెవాడ పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితుడైన ఆమె భర్త రేణుకుంట్ల చిరంజీవి ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గత ఏడాది మే నెలలో వివాహమైన సంధ్యారాణి, గతంలో పలుమార్లు అబద్దాలు చెప్పి ఇంటి నుండి వెళ్ళిపోయిందని పెద్దల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చినా ఆమె ప్రవర్తనలో మార్పు రాలేదు. బుధవారం సాయంత్రం 6 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆమె బయటకు వెళ్లి తిరిగి రాలేదని ఫోన్ చేసినా ఆమె స్పందించడం లేదని భర్త ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఆమెకు తెలిసిన ఎవరైనా యువకుడితో వెళ్లి ఉండవచ్చని బాధితుడు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆమె గుర్తులు ఎత్తు 5 అడుగులు, తెల్లని రంగు, దుస్తులు తెలుపు, పింక్ కలర్ డ్రెస్, ఈ ఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఇన్స్పెక్టర్ ఎన్ కరుణాకర్ రావు కోరారు.

## సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం అసంపూర్ణం

**మహా వరంగల్ బ్యూరో:** పరకాల మున్సిపల్ చైర్మన్ కాలనీ వాసులకు ఇబ్బందులు కలిగించే విధంగా, తను నూతనంగా వెల్లంపల్లి రోడ్ లో నిర్మించిన ఇంటి వరకు మాత్రమే సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మించుకోవడాన్ని నిరసిస్తూ గురువారం బిజెపి పరకాల పట్టణ శాఖ అధ్యక్షులుగాజుల నిరంజన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆర్పి జయంతి లాల్, దేవునూరి మేఘనాథ్, మాజీ చైర్మన్ మార్తా రాజభద్రయ్య, మాజీ అధ్యక్షులు మార్త బిక్షపతి, ఉపాధ్యక్షులు మిడిదొడ్డి నరేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి పాలకుర్తి తిరుపతి, నాయకులు కుంటమల్ల గణేష్, వేముల ఆంజనేయులు, బీరం రాజిరెడ్డి, మహిళా నాయకురాళ్లు వేముల సదారాణి, సంగీత, తదితరులు పాల్గొన్నారు.





## పశువులకు వ్యాధినిరోధక టీకాలు తప్పనిసరి

**మహా వరంగల్ బ్యూరో:** ప్రజా పాలన--పట్టణ ప్రణాళికలో భాగంగా గురువారం గీసుకొండ మండలం దసరు తండాలో పశుసంవర్ధక శాఖ నిర్వహించిన జాతీయ గాలికుంటు నిరోధక టీకాల కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాలికుంటు వ్యాధి నివారణ ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువులకు టీకాలు, నట్టల నివారణ చర్యలు, పశుగ్రాస విత్తనాల పంపిణీ చేపట్టి పశు పోషకులను ప్రోత్సహించారు.

## సెల్ఫ్ డ్రైవింగ్ ఒప్పందం పేరుతో మోసం

**మహా వరంగల్ బ్యూరో:** సెల్ఫ్ డ్రైవింగ్ కోసం ఒప్పందం పై కారు తీసుకుని, యజమానిని మోసం చేసిన వ్యక్తి పై పోలీసులు కేసు నమోదు చేశారు. రామన్నపేట కు చెందిన గౌరు తరుణ్ (21) తన స్విఫ్ట్ డిజైర్ కారును (టీఎస్ 09-ఈటీ-1395) రంగారెడ్డి జిల్లాకు చెందిన ఎస్.కె. ఇలియాస్ అనే వ్యక్తికి అద్దెకు ఇచ్చారు.నిందితుడు కారు తీసుకున్న తర్వాత యజమానికి తెలియకుండా అందులోని జీపిఎస్ ట్రాకర్‌ను తొలగించాడు. అంతేకాకుండా కారు టైర్లు, ఆండ్రాయిడ్ స్క్రీన్ స్పీకర్లను మార్చివేసి, కారును తిరిగి ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడ్డాడు. నిందితుడు కారును వేరే వారికి విక్రయించి ఉండవచ్చని బాధితుడు మట్టెవాడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు ఇన్స్పెక్టర్ ఎన్ కరుణాకర్ రావు తెలిపారు.